# నిశ్చయముగా

**మూలవాక్యము:-**

**మత్త 26:34** యేసు అతని చూచి ఈ రాత్రి కోడి కూయక మునుపే నీవు నన్ను ఎరుగనని ముమ్మారు చెప్పెదవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

**యెష 53:4** నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడిన వానిగాను దేవుని వలన బాధింపబడిన వానిగాను శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి.

**లూకా 23:43** అందుకాయన వానితో- నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను.

నిశ్చయముగా అనగా ఖచ్చితంగా అని అర్థం. ఏదైన ఒక విషయం చెప్పబడినప్పుడు అనుమానానికి, సందేహానికి తావు లేకుండా ఆ విషయం ఖచ్చితంగా జరుగుతుందని చెప్పడమే "నిశ్చయము".

ప్రియులారా పరిశద్ధ గ్రంథంలో ఎంతో మంది వ్యక్తులు మాట్లాడినప్పుడు నిశ్చయముగా జరుగుతుందని చెప్పారు. అయితే మనము దేవుడు ఈ సంగతులు నిశ్చయముగా జరుగుతాయని చెప్పిన కొన్నిసందర్భాలను వాక్యములో గమనిద్దాం.

## 1. దేవుడు నిశ్చయముగా మనలను విస్తరింపజేయును:

**ఆది 16:10** మరియు యెహోవా దూత నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపజేసెదను; అది లెక్కింప వీలు లేనంతగా విస్తారమవునని దానితో చెప్పెను.

**ఆది 22:17** నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రముల వలెను సముద్రతీర మందలి యిసుక వలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను; నీ సంతతి వారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు.

## 2. దేవుడు నిశ్చయముగా మనకు మేలు చేయును:

**ఆది 32:12** నీవు- నేను నీకు తోడై నిశ్చయముగా మేలు చేయుచు, విస్తారమగుట వలన లెక్కింపలేని సముద్రపు ఇసుక వలె నీ సంతానము విస్తరింపజేయుదునని సెలవిచ్చితివే అనెను.

## 3. దేవుడు నిశ్చయముగా మనలను చూడవచ్చును:

**ఆది 50:24,25** యోసేపు తన సహోదరులను చూచి- నేను చనిపోవుచున్నాను; దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చి యీ దేశములో నుండి తాను అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణము చేసి

యిచ్చిన దేశమునకు మిమ్మును తీసికొని పోవునని చెప్పెను. మరియు యోసేపు దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చును. అప్పుడు మీరు నా యెముకలను ఇక్కడ నుండి తీసికొని పోవలెనని చెప్పి ఇశ్రాయేలు కుమారుల చేత ప్రమాణము చేయించుకొనెను.

**4. దేవుడు నిశ్చయముగా మనకు దర్శనమిచ్చును:**

**నిర్గ 13:19** మరియు మోషే యోసేపు ఎముకలను తీసికొని వచ్చెను. అతడు దేవుడు నిశ్చయముగా దర్శన మిచ్చును. అప్పుడు మీరు నా ఎముకలను ఇక్కడ నుండి తీసికొనపోవలెనని ఇశ్రాయేలీయుల చేత రూఢిగా ప్రమాణము చేయించుకొని యుండెను.

**5. దేవుడు నిశ్చయముగా మన బాధలు చూస్తున్నాడు:**

**నిర్గ 3:7** మరియు యెహోవా యిట్లనెను. నేను ఐగుప్తులో నున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని, పనులలో తమ్మును కష్టపెట్టు వారిని బట్టి వారు పెట్టిన మొరను వింటిని, వారి దుఃఖములు నాకు తెలిసేయున్నవి.

**6. దేవుడు నిశ్చయముగా మన మొఱ వింటున్నాడు:**

**నిర్గ 22:23** వారు నీ చేత ఏ విధముగానైనను బాధ నొంది నాకు మొఱ పెట్టిన యెడల నేను నిశ్చయముగా వారి మొఱను విందును.

**7. మనము అడుగుపెట్టిన భూమిని దేవుడు మనకు మనపిల్లలకు నిశ్చయముగా ఇస్తాడు: (సేవ చేయుటకు)**

**యెహో 14:9** ఆ దినమున మోషే ప్రమాణము చేసి– నీవు నా దేవుడైన యెహోవాను నిండు మనస్సుతో అనుసరించితివి గనుక నీవు అడుగుపెట్టిన భూమి నిశ్చయముగా నీకును నీ సంతానమునకును ఎల్లప్పుడును స్వాస్థ్యముగా ఉండుననెను.

**8. దేవుడు నిబంధనను నిశ్చయముగా నెరవేర్చువారు:**

**2సమూ 23:5** నా సంతతి వారు దేవుని దృష్టికి అనుకూలురే గదా ఆయన నాతో నిత్య నిబంధన చేసియున్నాడు. అయన నిబంధన సర్వ సంపూర్ణమైన నిబంధనే అదిస్థిరమాయెను,దేవునికి పూర్ణనుకూలము అది నాకనుగ్రహింపడిన రక్షణార్థమైనది నిశ్చయముగా ఆయన దానిని నెరవేర్చును.

**9. దేవుడు నిశ్చయముగా నీకు స్వస్థత కలుగజేయును:**

**2రాజు 8:10** అప్పుడు ఎలీషా – నీవు అతని యొద్దకు పోయి నిశ్చయముగా నీకు స్వస్థత కలుగవచ్చునని చెప్పుము. అయినప్పటికిని అతనికి అవశ్యముగ మరణము సంభవించునని యెహోవా నాకు తెలియజేసెనని పలికి.

**10. దేవుడు తన మాటను నిశ్చయముగా స్థిరపరుస్తాడు:**

**1దిన 17:24** ఇశ్రాయేలీయుల దేవుడైన సైన్యములకు అధిపతియగు యెహోవా ఇశ్రాయేలీయులకు దేవుడైయున్నాడని నీ పేరు ఎన్నటికిని ఘనపరచబడునట్లు నీవు సెలవిచ్చిన మాట నిశ్చయముగా స్థిరపరచబడును గాక; మరియు నీ దాసుడైన దావీదు సంతతి నీ యెదుట స్థిరపరచబడును గాక.

**11. దేవుడు నిశ్చయముగా నీ నివాస స్థలములను వర్థిల్లజేయును:**

**యోబు 8:6** నీవు పవిత్రుడవై యథార్థవంతుడవైన యెడల నిశ్చయముగా ఆయన నీ యందు శ్రద్ధ నిలిపి నీ నీతికి తగినట్టుగా నీ నివాస స్థలమును వర్థిల్లజేయును.

**12. దేవుడు నిశ్చయముగా నీతిమంతులకు తగిన ఫలమిచ్చును.**

**కీర్త 58:11** కావున నిశ్చయముగా నీతిమంతులకు ఫలము కలుగుననియు నిశ్చయముగా న్యాయము తీర్చు దేవుడు లోకములో నున్నాడనియు మనుష్యులు ఒప్పుకొందురు.

**13. దేవుడు నిశ్చయముగా నీ చేతుల కష్టార్జితమును అనుభవింపజేయును:**

**కీర్త 128:2** నిశ్చయముగా నీవు నీ చేతుల కష్టార్జితము ననుభవించెదవు. నీవు ధన్యుడవు నీకు మేలు కలుగును.

**14. దేవుడు నిశ్చయముగా మనలను నాటును:**

**యిర్మీ 32:41** వారికి మేలు చేయుటకు వారి యందు ఆనందించుచున్నాను, నా పూర్ణ హృదయముతోను నా పూర్ణాత్మతోను ఈ దేశములో నిశ్చయముగా వారిని నాటెదను.

**15. దేవుడు నిశ్చయముగా మనలను తప్పించును.**

**యిర్మీ 39:18** నీవు నన్ను నమ్ముకొంటివి గనుక నిశ్చయముగా నేను నిన్ను తప్పించెదను, నీవు ఖడ్గము చేత పడవు, దోపుడు సొమ్ము దక్కించుకొనునట్లు నీ ప్రాణమును నీవు దక్కించుకొందువు; ఇదే యెహోవా వాక్కు.

**16. దేవుడు నిశ్చయముగా మంచి యీవులనిచ్చును:**

**మత్త 7:11** పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి అంత కంటే ఎంతో నిశ్చయముగా మంచి యీవులనిచ్చును.

**17. దేవుడు నిశ్చయముగా మనకు అసాధ్యమైనది లేకుండా చేయును.**

**మత్త 17:21** మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను.

**18. నిశ్చయముగా యేసు క్రీస్తు ద్వారా మనము రక్షింపబడుదుము:**

రోమా 5:9 కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము.

**19. దేవుడు నిశ్చయముగా మన దుఃఖమును సంతోషముగా మార్చును:**

**యోహా 16:20** మీరు ఏడ్చి ప్రలాపింతురు గాని లోకము సంతోషించును; మీరు దుఃఖింతురు గాని మీ దుఃఖము సంతోషమగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

**20. జీవాహారమైన యేసయ్య శరీరమును తినువాడు నిశ్చయముగా జీవించును:**

**యోహా 6:33,51,58** పరలోకము నుండి దిగి వచ్చి లోకమునకు జీవమునిచ్చునది దేవుడను గ్రహించు ఆహారమైయున్నదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో చెప్పెను.

పరలోకము నుండి దిగి వచ్చిన జీవాహారమును నేనే. ఎవడైనను ఈ ఆహారము భుజించితే వాడెల్లప్పుడును జీవించును; మరియు నేనిచ్చు ఆహారము లోకమునకు జీవము కొరకైన నా శరీరమే అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

ఇదే పరలోకము నుండి దిగి వచ్చిన ఆహారము; పితరులు మన్నాను తినియు చనిపోయినట్టు కాదు; ఈ ఆహారము తినువాడు ఎల్లప్పుడును జీవించునని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను.

దేవుడు తన యందు భయభక్తులు కలిగి, వాక్యానుసారంగా జీవించడానికి మనము ఇష్టపడినప్పుడు దేవుడు నిశ్చయముగా మన జీవితాలలో పైన చెప్పబడిన ప్రతి ఆశీర్వాదమును అనుభవింపజేస్తాడు. అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక! ఆమేన్... ఆమేన్... ఆమేన్...